అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 06 జులై 2023

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలోని పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని 'తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి జోగునూరి దేవరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతినెలా మొదటి తేదీన పెన్షన్ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డీఆర్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2023 పీఆర్సీని,30 శాతం ఐఆర్‌ను ప్రకటించి అమలు చేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ వెల్‌నెస్‌కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. తగినంత మంది డాక్టర్లను నియమించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్‌చేశారు. మెడికల్ అలవెన్స్‌లను రూ.600 నుండి రూ.2 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తుంగతుర్తి ఎస్టీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెడద సోమయ్య, మండల అధ్యక్షులు ఓరుగంటిఅంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి పాఠశాలల క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండల స్థాయి పాఠశాలల క్రీడాకారుల ఎంపిక బుధవారంజిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాల యందు నిర్వహించినట్టు భువనగిరి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లా యోజన క్రీడల శాఖ అధికారి ధనుంజయ పర్యవేక్షణలో నాలుగవ ,ఐదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి ఎంపికలు జరిగినట్లు తెలిపారు. మండల స్థైల్ ఎంపికైన వారి జిల్లా స్థాయిలో అర్హత సాధించి జిల్లా స్థాయికి ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల కెవి.రమణ, ప్రతిభ రఘువీర్ సింగ్, గోపాల్, వెంకట్ రెడ్డి, బాలాజీ, జ్ఞానేశ్వరి, మంజుల పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి ..
రెండు నెలలుగా వేతనాల్లేవ్

- పెరిగిన నిత్యావసర ధరలతో కార్మికుల ఇబ్బందులు
- బిల్లు చేసి ఎస్టీవోకు పంపామంటున్న మున్సిపల్ ఆఫీసర్లు



మోత్కూరు మున్సిపల్ కార్మికులకు రెండు నెలలుగా జీతాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు మున్సిపాలిటీ పని తప్ప వేరే పని చేసుకునే అవకాశం లేకపోవడంతో రెండు నెలలుగా జీతాలు నిలిచిపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులంతా నిరుపేద కుటుంబాల వారే కావడంతో చేతిలో డబ్బులు లేక పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబాలను పోషించుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు.

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు టౌన్ తో పాటు మున్సిపాలిటీలో కొండగడప, బుజిలాపురం గ్రామాలు ఉండగా 67 మంది కార్మికులు పని చేస్తున్నారు. మే, జూన్ నెలల వేతనాలు రావాల్సి ఉందని, ఒక్కో నెల కార్మికులకు సుమారు రూ.8.15 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. కార్మికులకు నెలకు రూ.15600 వేతనం చెల్లిస్తుండగా, ఇటీవల సీఎం కేసీఆర్ రూ.వెయ్యి వేతనం పెంచుతున్నట్టు ప్రకటించగా పెరిగిన జీతం మే నుంచి చెల్లిస్తారా లేక జూన్ నుంచి చెల్లిస్తారా అన్నది తెలియడం లేదు. రెండు నెలల జీతాలు రాకపోవడంతో నిత్యావసర సరుకులకు, మహిళా సంఘాల కిస్తులు,చీటీల డబ్బుల చెల్లింపులకు వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి రెండు, మూడు నెలలకోసారి జీతాలు ఇస్తుండటంతో ఇదే పనిపై ఆధారపడి బతుకుతున్న కార్మికులు బయట అప్పులు పుట్టక, అధిక వడ్డీలకు అప్పులు చేయలేక కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని మానసిక ఆందోళనకు గురవుతున్నారు. కార్మికులకు నిధులు లేక జీతాలు చెల్లించడం లేదా మరే ఇతర కారణం అన్నది తెలియడం లేదు. మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో కూడా జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. మున్సిపాలిటీలో పని చేస్తున్న వారంతా నిరుపేద కార్మికులే అయినందున వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి

అవిశెట్టి అవిలిమల్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు



మున్సిపాలిటీ పనిపైనే ఆధారపడి బతుకుతున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, పిల్లల పాఠశాలల ఫీజులు, పుస్తకాలు ఇతరత్రా అవసరాలకు కార్మికులు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. మున్సిపల్ అధికారులు వెంటనే కార్మికులకు జీతాలు చెల్లించాలి.

బిల్లులు చేసి ఎస్టీవోకు పంపించాం

ఫొటో: చెన్నిళ్ల శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు



కార్మికులకు మే, జూన్ నెలల వేతనాలు చెల్లించాల్సి ఉంది. జీతాలకు సంబంధించిన బిల్లులు చేసి ఎస్టీవోకు పంపాం. రూ.వెయ్యి పెరిగిన వేతనం ప్రభుత్వం జూన్ నుంచి ఇచ్చే అవకాశం ఉంది. పెరిగిన వేతనంతోకలిపి బిల్లులను ఎస్టీవోకు పంపించాం. కార్మికులకు త్వరగానే జీతాలు చెల్లిస్తాం.



పేదల సంక్షేమాన్ని విస్మరిస్తూ..
కార్పొరేట్ శక్తులకు ఊడిగం

- రాజ్యాంగ స్ఫూర్తిని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయం
- ధరల నియంత్రణలో కేంద్రం పూర్తిగా వైఫల్యం
- 9 ఏండ్లలో 18 లక్షల ఉద్యోగాల తొలగింపు
- మోడీ సర్కార్‌పై సీపీఐ(ఎం) నేతల ధ్వజం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్, రాష్ట్ర నాయకులు మిర్యం వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్లో రెండవ రోజు కొనసాగాయి. రెండవ రోజు కొనసాగిన శిక్షణా తరగతులలో నూతన ఆర్థిక విధానాలపై బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేకమంది పెద్దలు పారిపోయారని తెలిపారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. పెద్ద నోట్ల రద్దు చేయడం, డిజిటల్ ఆర్థిక లావాదేవీలను కొనసాగించాలని చెప్పారు కానీ డిజిటల్ లావాదేవులు చేసిన బారాలు వేస్తుందని విమర్శించారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు రాకపోగా తొమ్మిదేళ్ల కాలంలో సుమారు 18 లక్షల ఉద్యోగాలను తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. కోవిడ్ కాలంలో పేదల ఆర్థిక స్థితిగతులు గోరంగా దెబ్బతింటే ఆదాని, అంబానీ, కార్పొరేట్ పెద్దల ఆస్తులు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు లేక అద్దె ఇళ్లలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని ఆవేదన చెందారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదని తెలిపారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి 3 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించారు. రూ.5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని, ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణ వ్యయం ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికారు మల్లేష్, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, ఎండీ.సలీం తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రికి ప్రభుత్వ వైద్య కళాశాల మంజూరు

- ప్రభుత్వ వైద్య జనరల్ ఆస్పత్రి స్థాపనకు ప్రతిపాదనలు
- 100 మెడికల్ సీట్లు కేటాయింపు
- ఇప్పటికే భూసేకరణ

నవతెలంగాణ- భువనగిరి



రాష్ట్రంలో 8 నూతన వైద్య కళాశాలలకు ఆస్పత్రులకు అనుమతులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రికి మెడికల్ కళాశాల ప్రభుత్వ వైద్య జనరల్ ఆసుపత్రిని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జీవో నెంబర్ ఎంఎస్ 85 ప్రకారం బుధవారం జారీ అయ్యాయి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జిల్లా ప్రభుత్వ వైద్యస్ కళాశాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి స్థాపనకు ప్రతిపాదనలు జూన్ 26న సమర్పించారు. దీన్ని పురస్కరించుకొని జూలై 5న ప్రభుత్వం ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించి యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి (యాదగిరిగుట్ట) 100 ఎంబీబీఎస్ సీట్ల కెపాసిటీతో ప్రభుత్వ మెడికల్ కళాశాల అటాచ్డ్ ప్రభుత్వ జనరల్ హాస్పటల్ స్థాపనకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. కళాశాల భవన నిర్మాణ పనులు రోడ్లు, భవనాల శాఖకు , ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ భవనాల పనులు మరియు పరికరాలు ఏర్పాటు ఫర్నిచర్ సేకరణ టీఎస్ ఎం ఎస్ఐడిసి హైదరాబాద్ వారికి అప్పగించబడ్డాయి. యాదాద్రిలోని మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న ఆస్పత్రిని తెలంగాణ . వైద్య విధాన పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ నుండి మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, మేనేజింగ్ డైరెక్టర్, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి, హైదరాబాద్, ఇంజనీర్ ఇన్ చీఫ్. రోడ్లు అండ్ భవనాల శాఖతదనుగుణంగా ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

జిల్లాలో వైద్య కళాశాల ఆసుపత్రి మంజూరు తో ప్రజలకు మరిన్ని సేవలు

జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాల అనుబంధంగా ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలు తయారు చేయడంతో పాటు మంజూరుకు అనుమతులు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలం రంగాపురం గ్రామంలో ఎయిమ్స్ వైద్య కళాశాల ఆసుపత్రి ఏర్పాటయింది. వైద్యం కోసం హైదరాబాదుకు వెళ్లకుండా సేవలు అందుబాటులోకి ఒక్కొక్కటిగా వస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పడితే మరిన్ని సేవలు ప్రజలకు అందుబాటులో వస్తాయి వైద్య సిబ్బందితోపాటు వైద్యానికి అవసరమయ్యే ఫార మెడికల్ సిబ్బంది కూడా నియామకాలు జరిగి జిల్లా ఒక మెడికల్ హబ్ గా తయారయ్యే అవకాశం ఉంది.

అభినందనీయం :ఎస్ఎఫ్ఐ

మెడికల్ కళాశాల మంజూరు పట్ల ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు వైద్య కళాశాలను ఏర్పాటు చేసి,నూతన ఆసుపత్రిని నిర్మాణం జరిగే వరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కేటాయించాలని కోరారు. ఈ వైద్యశాల జిల్లాలోని ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి యాదాద్రి కి వచ్చే పర్యాటకులకు భక్తులకు అందుబాటులోకి వస్తుందన్నారు.



గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పఠనాసక్తిని పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం భువనగిరి మండలం చందుపట్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ లైబ్రరీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులలో పఠనాసక్తిని, చదువు పట్ల ఆసక్తిని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న పఠనోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యం పెరిగేందుకు వీలుగా బుధవారం బోధన కార్యక్రమాల ద్వారా బిగ్గరగా ధారాళంగా చదవించడం జరిగిందని, తద్వారా విద్యార్థులలో పఠనా నైపుణ్యాలు పెంపొందాయని తెలిపారు. బుధవారం బోధన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్రం మొత్తం గత జూన్ 26 నుండి ఈనెల 31 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించి వారిలో నైపుణ్యాలను వెలికితీయడమే దీని లక్ష్యమని అన్నారు. పాఠశాలల్లో ఉన్న లైబ్రరీ బుక్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పైలెట్ ప్రాజెక్టుగా పీపుల్ ఫర్ ఇండియా వారు మొబైల్ లైబ్రరీ ద్వారా భువనగిరి మండలంలోని పాఠశాలలకు బుక్స్ అందిస్తున్నారని, ప్రతి వారం వచ్చి కొత్త పుస్తకాలు ఇవ్వడం జరుగుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ మన ఊరు -మన బడి కింద పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, సర్పంచ్ చిన్నం పాండు, ఎంపిటిసి కొండల్ రెడ్డి, స్కూలు మేనేజిమెంట్ కమిటీ చైర్మెన్ కె.భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పి.వెంకట్రామిరెడ్డి, వనజ, నగరాజకుమారి, సయ్యద్ అలీ, ఎం వేణుగోపాల్, పి.యాదగిరి, బి.సుజాత, పి.సువర్ణ, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

హామీలు అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం

- డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ- భువనగిరి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అమలు పర్చడంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలం అయ్యిదని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం భువనగిరిలోని రహదారి బంగ్లాలో విలేకర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో మరో సారి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు రాబాట్టుకోవడం కోసం ఎమ్మెల్యే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నందన్నారు. నియోజకవర్గంలో పడిపోతున్న గ్రాఫ్‌ను పెంచుకోనే ప్రయత్నంలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేస్తున్నారన్నారన్నారు. జిల్లా కేంద్రం సూపర్‌స్పెషాలీటీ ఆసుపత్రి తేవాల్సిన అవసరం ఉంది కానీ నేటికి తేలేదన్నారు. రాష్ట్రంలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాకు మాత్రమే నిధులు, నూతన పథకాలు వెళ్తున్నాయన్నారు. భువనగిరి ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి నూతన పథకంలో ఒక్కటి కుడా తెచ్చిన పాపాన పోలేదన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన వారికి ఇండ్లు పూర్తి చేసి వారికి కేటాయించలేదన్నారు. దళిత బంధు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుంది తప్ప వాటిని ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. దళిత బంధులో స్థానిక ఎమ్మెల్యేలు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారని సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ఇచ్చిన హామీలు నిలదీశిన ప్రజలకు సమాధానం చెప్పకుండా వెళ్లిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చర్యలు మంచిది కాదన్నారు. దళిత బంధు పైన ఎమ్మెల్యే నిలదీస్తే మహిళ పైన బూతులు తిట్టిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బీసుకుంట్ల సత్యనారాయణ, కోట పెద్దస్వామి, కె.సోమయ్య, వల్లదాసు ఆదినారాయణ, కైరంకొండ వెంకటేశం పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్



మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి జయమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, పాల సెంటర్ చైర్మన్ దారా సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య ,అధికార ప్రతినిధి ఆంజనేయులు, ఉప సర్పంచ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 50వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఇటీవల సిలివేరు కుమార్ నివాసంలో గ్యాస్ సిలిండర్ పేలి కిరణం షాప్ ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బుధవారం బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగేలపల్లి కల్పనా శ్రీనివాస చారి, మాజీ సర్పంచ్ బిక్షపతి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, సర్దార్ బుధవారం శ్రీనివాస్ సిలువేరు నర్సింహా, సోకం రాజశేఖర్, కంచి మహేష్, సిలువేరు కుమార్ పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాల పంపిణీలో..
తెలంగాణ ఆదర్శం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-దేవరకొండ

పోడు భూముల పట్టాలు పంపిణీ చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిరమ్య పంక్షన్ హాల్ నియోజకవర్గంలో 1,138 మంది లబ్ధిదారులకు పోడుభూముల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్ల కల నెరవేర్చిన గోప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. పోడు పట్టాలతో పాటు రైతు బంధు, రైతు బీమా అమలు చేస్తుందన్నారు. మొత్తం 1,51,146 పోడు పట్టాదారులకు రైతు బంధు పథకం ద్వారా 406 కోట్లు, ఏ కారణంతో అయినా రైతు మృతి చెందితే రైతు బీమా పథకం ద్వారా 5లక్షలు ఆ కుటుంబానికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, ఎంపీపీలు వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ పిఎసిఎస్ చైర్మెన్ వల్లపు, ఏటీడీఓ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, దేపావత్ నరేందర్, వాడిత్య బాలు, వంకునవత్ బిక్కు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల మంజూరు పట్ల హర్షం

- సీఎం కేసీఆర్,మంత్రులు కేటీఆర్,హరీశ్ రావు,జగదీశ్ రెడ్డిలకు కృతజ్ఞతలు
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-గుండాల



యాదగిరిగుట్టకు ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.. బుధవారం గుండాల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. గుట్టలో నిర్మిస్తున్న 300 పడకల ఆస్పత్రికి అనుసంధానం చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొందన్నారు. సంబంధించిన భవన నిర్మాణం,కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖలకు ఆదేశాలు జారీచేసిందన్నారు..గతంలో సీఎం కేసీఆర్,మంత్రులు కేటీఆర్,హరీశ్ రావు లను కలిసి యాదగిరి గుట్టలో వైద్య కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించినట్లు తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి వివిధ దేశాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు విపరీతంగా పెరిగిపోయారని,వైద్య కళాశాలతో పాటు 300 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.త్వరలో గుట్టలో కళాశాల ఏర్పాటు కు కావాల్సిన స్థలాన్ని సేకరించి ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు.యాదగిరి లక్ష్మి నరసింహ స్వామీ భక్తులకు,ప్రజలకు అన్ని విభాగాల్లో శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్,మంత్రులు కేటీఆర్,హరీష్ రావు,జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి లకు ప్రభుత్వ విప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గొర్లను పరిశీలించిన అధికారి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ వి పాలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా గొర్ల కాపరులకు పంపిణీ చేసిన రెండో విడత గొర్రెలను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ , అదనపు సంచాలకులు , డాక్టర్ మల్లేశ్వరి ఆలేరు పట్టణంలో దొర్లకాపర్ల వద్ద ఉన్న గొర్రెలను పరిశీలించారు. కాపర్లు జూకాంటి శ్రీశైలం , మల్లేశం లను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 559,10 26 జీవో ప్రకారం గొర్లకు మేత సౌకర్యం, గొర్ల కాపరులకు జీవాల పంపిణీ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గొర్ల కాపర్లు చనిపోతే భూమితో సంబంధం లేకుండా ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా , గొర్రెలకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్ల కాపరుల డైరెక్టర్ జల్లి నరసింహులు నాయకులు వెటర్నరీ డాక్టర్ చైతన్య, గొర్ల కాపర్లు రామ్మూర్తి , సాయిలు ,ఐలయ్య, శరత్ బాబు , బీరప్ప , కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



'పాఠశాలను మూసివేయడం తగదు'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో శాలిగౌరారం మండలంలోని అడ్లూరు పాఠశాలను మూసివేసి విద్యార్థులను వల్లాలలోని జడ్‌పీహెచ్‌ఎస్‌కు పంపాలనే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ.ఖుర్షీద్ మియా, పి. వెంకి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం జడ్పీహెచ్ఎస్ అడ్లూరులో 28 మంది విద్యార్థులు ఉన్నారని అడ్లూరులో పాఠశాలను మూసివేస్తే ఆ ఊరి విద్యార్థుల నష్టపోతారని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకు సంబంధం లేకుండా గ్రామాలలో పాఠశాలలను కొనసాగించాలని కోరారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

గురువారం 06 జులై 2023

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు కోరుతున్నట్లు ఆర్సీఓ. షకీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని జిల్లాలోని నాగార్జునసాగర్, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు కూడా దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ఓటర్ నమోదు కార్యక్రమానికి సహకరించండి

- పోలింగ్ బూతులను పరిశీలించి సలహాలు ఇవ్వాలి
- ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్‌లలో అవగాహన కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాబోయే 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరిని ఓటరుగా హక్కు పొందే విధంగా తగు ప్రచారం నిర్వహించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఈవీఎం గోదాం వద్ద అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 3 నాటికి ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులకు వచ్చిన ధరఖాస్తు వివరాలను అందజేశారు. జిల్లాలో 6 నియోజకవర్గాలలో గల 1,747 పోలింగ్ బూత్‌లను పరిశీలించి తగు ప్రతిపాదనలు ఈనెల 24 నాటికి ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారికి



సమర్పించాలని, పోలింగ్ బూత్ లలో మార్పులు ఏమైనా ఉంటే సంబంధిత ఓటరు నమోదు అధికారి లేదా కలెక్టర్‌కు తెలపాలని పేర్కొన్నారు. అదేవిదంగా ప్రతి ఓటరుకు పోలింగ్ బూత్ 2 కిలోమీటర్ల కంటే దూరం ఎక్కువగా ఉన్న లేదా ప్రతి పోలింగ్ బూత్ నందు 1500 మంది ఓటర్ల ఉన్న కూడ మరొక కొత్త పోలింగ్ బూత్ ఏర్పాటు చేయించాలని ఎన్నికల కమీషనర్ ఆదేశించినందున సదరు రాజకీయ పార్టీల ప్రతినిదులు, జిల్లాలో గల 1,747 పోలింగ్ బూత్‌లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారికి బూత్ జాబితాను అందజేశారు. జిల్లాలో చేపట్టిన మొదటి దశ ఈవీఎం తనఖీ నేటితో ముగిసి పోయిందని, ఓటర్లకు ఈవీఎం, వీవీ ప్యాట్ మీద అవగాహన కోసం మొబైల్ డిమానిస్ట్రేషన్ వ్యాన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు 6 నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నుండి పీ. నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి శంకర్‌నాయక్, బీజేపీ నుండి లింగస్వామి, బీఎస్పీ నుండి కత్తుల కాన్షీరాం, బీఆర్ఎస్ నుండి బి. పిచ్చయ్య, ఎంఐఎం నుండి షేక్ మొయిన్, జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎలక్షన్ డీటీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ది బాలరాజుకు పలు పార్టీల నాయకుల నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల ప్రజాపక్షం విలేఖరి పెద్ది నరేందర్ తండ్రి బాలరాజు(79) అకాల మరణం పట్ల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాలలో బుధవారం బాలరాజు మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రెమడాల లింగస్వామి, జమల శ్రీనివాస్‌రెడ్డి, కోనేటి కృష్ణ, పందిరి గీత, సీపీఐ(ఎం) మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, పొట్టబత్ని లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలతో ఆరోగ్యం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలకు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని చౌటబాయి అంగన్‌వాడీ కేంద్రంకు జడ్పీ చైర్మెన్ నిధులు మూడు లక్షలతో భవనం పూర్తిగా పెయింటింగ్, ఎంపీపీ నిధులతో రెండు లక్షలతో పహరి గోడ, బాత్రూం నిర్మాణం చేపట్టిన పనులను స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతితో ఆయన కలసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ త్వరలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో పెయింటింగ్ వేయించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లంల ముత్తయ్య, అంగన్‌వాడీ సూపర్వైజర్లు సరిత, అంజమ్మ వార్డ్ సభ్యులు మేడ బోయిన శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, పుల్లెంల మహేష్, పసునూరి శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి'

నవతెలంగాణ-నకిరేకల్



ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని గ్రామ సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య కోరారు. బుధవారం మండలంలోని మండలపురం గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటివరకు గ్రామంలో 750 మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమణయ్య, గ్రామ కార్యదర్శి శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ రవి కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ భవాని, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులుగా కట్టేబోయిన గురువయ్య



నవతెలంగాణ-నిడమనూరు

లయన్స్‌క్లబ్ నిడమనూరు మండల అధ్యక్షుడిగా మండలంలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన కట్టేబోయిన గురువయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల పరిధిలోని శాఖాపురం గ్రామంలో మండల నూతన కమిటీతో లైన్స్‌క్లబ్ గవర్నర్ రామానుజ చార్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యదర్శిగా కసోజీ తిరుపతాచారి, కోశాధికారిగా చిత్రం అశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కట్టెబోయిన గురువయ్య మట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు సతీష్‌కుమార్ , జోనల్ చైర్మెన్ చేకూరి హనుమంతరావు, పంపాటి శ్రీనివాస్ తదితులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలో 9వ విడత హరితహారంలో భాగంగా స్థానిక జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి 6 మొక్కల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్యంయాదవ్, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి సిద్ది వీర సోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, వార్డు సభ్యులు యాదమ్మ, జయమ్మ , బెల్లి సత్తయ్య, ఉయ్యాల భాస్కర్, ఉపాధి కూలీలు, రైతులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడేట్లకు నేవీ శిక్షణ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లోని కృష్ణానదిలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 100 మంది ఎన్‌సీసీ క్యాడేట్లకు 10 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్‌సీసీ డైరెక్టరేట్ ప్రోగ్రాం ఇన్‌చార్జి కమాండెడ్ కన్నల్ ఏ.జోషి మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడేట్లకు మూడు సంవత్సరాల కాలంలో సంవత్సరానికి 10 రోజుల పాటు నదులు, సముద్రాలలో నేవి ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామన్నారు. నాగార్జునసాగర్ పరిసర ప్రాంతంలోని చారిత్రక ప్రదేశాలను కూడా సందర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నల్ భరద్వాజ్, హరి ప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు నేస్తం సాతి క్రెడిట్ కార్డు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తాకట్టు లేని పంట రుణాలు పొందేందుకు రైతుకు నేస్తంగా సాతి క్రెడిట్ కార్డు పనిచేస్తుందని హెచ్‌డీఎఫ్సీ మేనేజర్ లక్ష్మణ్ తేజరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు సాతి క్రెడిట్ కార్డు పొందే విధానం ప్రయోజనాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఎకరాలలోపు భూమి కలిగిన వారందరూ రైతు సాతి క్రెడిట్ కార్డు పొందుటకు అర్హులని పేర్కొన్నారు. రైతు సాతి క్రెడిట్ కార్డ్ ద్వారా :తాకట్టు లేని పంట ఋణాలు (ఓడి సౌకర్యం)అధిక వడ్డీకి బయట తీసుకొన్న అప్పులుతిరిగి చెల్లించడం కోసం ఆకర్షణీయమైన వడ్డీ రేటు ఉంటుందని వివరించారు. రైతులకు ఉచిత సేవింగ్స్ అకౌంట్ రెండు లక్షల ప్రమాద భీమా సదుపాయం, పంట ఆదాయం ఆదారిత వడ్డీ చెల్లింపు సదుపాయం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లియాఖత్ అలి మహమ్మద్, అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రోగ్రెసివ్ రికగ్నైజేషన్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నియామక ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాసులు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి మండల అధ్యక్షులు సూదిరెడ్డి రవీందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుల మధనయ్య, రాష్ట్ర బాధ్యులు విజనగరం శ్రీనివాసులు, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా బాధ్యులు వై.సత్యనారాయణ, సామ రామచంద్రారెడ్డి, జడల వెంకన్న, కుకుడాల సైదిరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణం నుండి ఊరుమడ్ల గ్రామానికి వెళ్ళే దారిలో గల ఒక ఫాం హౌస్‌లో మంగళవారం రాత్రి సమయంలో సుమారు నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్‌లు ఆ పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులును అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.25వేల నగదు, ఒక స్కూటీ, ఒక కార్, పేక ముక్కలు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

10న శ్రీరామదాసు వెంకటేశ్వర్లు సంతాప సభ

నవతెలంగాణ-నల్లగొడ కలెక్టరేట్



టైలరింగ్ కార్మికుల కోసం గత 30 సంవత్సరాలుగా టైలరింగ్ కార్మికుడిగా పని చేసుకుంటూ కార్మికుల హక్కుల రక్షణ కోసం, కూలి రేట్ల పెంపుదల కోసం, సంక్షేమ పథకాలు వర్తింప చేయడానికి నిరంతరం పనిచేసిన శ్రీరామదాసు వెంకటేశ్వర్లు సంతాప సభ ఈనెల10 న దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహిస్తున్నట్లు టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య తెలిపారు. బుధవారం ప్రకాశం బజార్‌లో సంతాప సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వెంకటేశ్వర్లు 2023 ఏప్రిల్ 30న అనారోగ్యంతో మరణించడం కార్మిక లోకానికి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. వారు చేసిన పోరాటాలను స్మరించుకొని వారి ఆశయ సాధన కోసం కంకణబద్ధులం కావడం కోసం జరుగుతున్న సంతాప సభలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్వాతంత్రానికి ముందు అనేకమంది అమరవీరుల పోరాటాల ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలను నేటి పాలకులు మార్పు చేసి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లు జీవనం గడపడానికి ఏ మాత్రం సరిపోవడం లేదని అన్నారు. జీవనోపాధి కోసం నలగొండ పట్టణానికి వలసలు వచ్చి అద్దె ఇండ్లలో ఉంటున్న టైలరింగ్ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేని ప్రభుత్వాలపై కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన ఆవశ్యకత ఉన్నదని చెప్పారు. ఈ సంతాప సభకు ముఖ్యఅతిధులుగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, సయ్యద్ హాశం, ఎండి.సలీం పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొడ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి లక్ష్మీనారాయణ, తాడూరి సంతోష్, సభ్యులు కొండా అంజిబాబు, మునగాల శంకర్, గుంటి మనోహర్, బొమ్మరబోయిన సైదులు, మారుతి శివ, మేడిగా కిషన్, నరేష్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ



గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 6 నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సమ్మె పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన సదుపాయం కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, విధి నిర్వహణలో గ్రామపంచాయతీ కార్మికుడు మరణిస్తే 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మర్రిగూడ మండల నాయకులు పోలేపల్లి రాములు, ఆవుల ముత్తయ్య, సిలువేరు మహేష్, ఐతపాక పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, మర్రి ఇంద్రమ్మ, యాచారం జంగమ్మ, ఈద హేమలత, నర్సమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

చెత్తను వేరు చేసి ఇవ్వాలి

- మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పానగల్ రోడ్‌లో ఉన్న రిసోర్స్ పార్క్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ప్రతిరోజు సుమారు 95 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వెలువడుతున్నట్లు పేర్కొన్నారు. 20 ఎకరాలలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను రీసోర్స్ పార్క్‌కుగా మార్చమని తెలిపారు. చెత్తను వేరు చేసి ఇవ్వకపోవడం వలన అనేక అనర్థాలకు దారితీస్తుంన్నారు. తడిచేతతో వర్మి కంపోస్ట్ ఎరువును తయారుచేసి విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. పొడి చెత్తతో రీసైక్లింగ్ ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని సగానికి పైగా ప్రజలు తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇస్తున్నారని కొంతమంది మాత్రమే వేరు చేయకుండానే మున్సిపల్ సిబ్బందికి ఇస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ విధిగా తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి నాగిరెడ్డి, డీఈఈ అశోక్, ఏఈ రవీందర్, ఎస్సైలు శంకర్, నాగరాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



భార్యను భర్త హత్య చేసిన సంఘటన బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగింది. మృతురాలు తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సయ్యద్ సమీనా(30 గత 12 సంవత్సరాల క్రితం హైదరాబాద్ పట్టణంలోని మన్నెగూడ గ్రామానికి చెందిన సయ్యద్ రహమాన్ అలితో వివాహం జరిగింది. వీరికి ఓ పది సంవత్సరాల పాప, 10 సంవత్సరాలలోపు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. వీరు గత ఐదు సంవత్సరాలుగా కొండమల్లేపల్లి పట్టణంలో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. అమీనా కుట్టుమిషన్ వర్క్ చేస్తుండగా, రెహమాన్ అలీ జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత ఆరు నెలలుగా రహమాన్ తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. బుధవారం రోజు మాదిరిగానే తాగి వచ్చి పిల్లలు స్కూలుకు వెళ్లిన అనంతరం ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం భార్యతో గొడవపడి పక్కనే ఉన్న రోకలిబండతో వెనకనుంచి తలపై విచక్షణ రహితంగా కొట్టి హత్య చేసి పారిపోయాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూసేసరికి కూతురు రక్తపు మడుగులో పడి మృతి చెంది ఉంది. వెంటనే విషయాని పోలీసులకు తెలపడంతో అడిషనల్ ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి శేషాద్రినిరెడ్డి, దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావు, ఎస్సై వీరబాబులు సంఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించి మృతురాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చేనేత కార్మికులకు 5లక్షల బీమా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జౌళిశాఖ చేనేత 18 నుంచి 59 సంవత్సరాలలోపు కార్మికులందరికీ చేనేత భీమా ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని జోలిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భరత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో చేనేత, జౌళి శాఖ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అమలు చేస్తున్న సబ్సిడీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు రైతు బీమా మాదిరిగా చేనేత బీమా అమలు చేస్తుందన్నారు. కార్మికులు నూలు దారాలు, రంగులు, నాణ్యమైన వాడి పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు నాణ్యమైన వస్త్రాలను అందించి లబ్దిదారుల మన్ననలు పొందాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎంఓ కళింగారెడ్డి, ఏడీఓ గోపాల్, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

చెట్ల నరికివేతను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-చండూరు

నవతెలంగాణ ఎఫెక్ట్

మండలంలోని ధోనిపాముల గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో చెట్ల నరికివేతను బుధవారం ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ పరిశీలించారు. ఈ నెల 3 న నవతెలంగాణ పత్రికలో 'బృహత్ పల్లె ప్రకృతి వనంలో చెట్ల నరికివేత' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందనగా ఎంపీడీవో ప్రకృతి వనాన్ని పరిశీలించారు. దారిచేసిన స్థలంలో నాటిన స్తంభాలను తొలగించారు. ఆ గ్రామ సర్పంచ్‌పై నివేదిక తయారు చేసి పైఅధికారులకు పంపిస్తామని, అతనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చండూర్



మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చండూర్ మున్సిపాలిటీకి 30 కోట్లతో మంజూరైన డబుల్ లైన్ల రోడ్, బటర్ ఫ్లై లైటింగ్ సిస్టమ్, డివైడర్‌ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేర్చుకుంటున్నామన్నారు. మాట తప్పకుండా ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి చూసి అభినందిచాల్సింది పోయి అనవసర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అనంతరం వాడ వాడలో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చండూర్ పట్టణంలోని అంగడిపేటలో తిరిగి డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లుతోకల వెంకన్న, కోడి వెంకన్న, అన్నపర్తి శేఖర్, మంచుకొండ సంజయ్, కొండ్‌రెడ్డి యాదయ్య, మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, పట్టణ అధ్యక్షులు బూతురాజు దశరథ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పూర్వ వైభవానికి కృషి చేయాలి

- బీఆర్ఎస్ ప్రభుత్వం వాగ్దానాలను పూర్తిగా విస్మరించింది
- టీడీపీ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాలని, గతంలో టీడీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సామాజికంగా, రాజకీయంగా ప్రజలను చైతన్యం చేసిన కృషిని ప్రజలకు తెలపాలని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు చిలువేరు కాశీనాథ్, జాతీయ క్రమశిక్షణ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో నల్లగొండ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ పార్లమెంటరీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కసిరెడ్డి శేఖర్‌రెడ్డి తో కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి, నల్లగొండ నియోజక ఇన్‌చార్జి ఎల్వీ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, నాయకులు మువ్వ అరుణ్ కుమార్, నాతల్లా రామ్‌రెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, మండవ వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, సైదేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో కుమర్ల సంఘానికి ఒక ఎకరం భూమిని కేటాయించిన సందర్భంగా బుధవారం కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాసంలో ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం భూమిని కేటాయించడం ఎంతో అభినందనీయమని వారికి ఎల్లవేళల రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సాయి, తోటపల్లి కిరణ్, నీలకంఠం రాములు, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి శంకర్, గణపురం వెంకటయ్య, తోటపల్లి శ్రీనివాసులు, ఎలిమినేటి ఆంజనేయులు, సిలువెరు శ్రీధర్, మేడిపల్లి జంగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో శారీకర రుగ్మతలు దూరం

- బోధి యోగ అండ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



యోగా ద్వారా మానసిక, శారీరక రుగ్మతలను తొలగించవచ్చని తద్వారా మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని ఐటిసి ఛానల్ ఎండి ఏచూరి శైలజ అన్నారు. బుధవారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 4 లో బోధి యోగ అండ్ ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకంగా అనువుగా ఉండే విధంగా యోగా సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్క మహిళ దీనిని సద్వినియోగం చేసుకొని ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. బోధి యోగ సెంటర్ నిర్వాహకురాలు నామిరెడ్డి సుష్మ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎక్కువ శాతం ప్రజలు షుగర్, బిపి, థైరాయిడ్ లాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, అందుకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేసి ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని అన్నారు. ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు అనిత, కవిత, స్వాతి, మౌనిక, అనురాధ, శ్రీనగర్, రాఖీల్స్ కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన యోగ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని తొమ్మిదో వార్డుకు చెందిన దేవులపల్లి రాములు, 11వ వార్డుకు చెందిన కందాల యాదమ్మ, ఆరవ వార్డుకు చెందిన రాపోలు రాములు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయా మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
గురువారం 06 జులై 2023

పాలకూరి మల్లయ్య మృతి ఎంతో బాధాకరం

నవతెలంగాణ-మోతె

తోటి మిత్రుడు పాలకూరి మల్లయ్య మృతి ఎంతో బాధాకరమని అతని మిత్రులు విచారం వ్యక్తం చేశారు.బుధవారం మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో మల్లయ్య ఆకస్మాత్తుగా మృతి చెందారు.ఈ సందర్భంగా వారు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బయ్య లింగయ్య,ట్రైఫిస్టు మెరుగు లచ్చయ్య, సంకరమర్ది వెంకటరమణారెడ్డి,కాంపాటి వెంకన్న కొర్రిపల్లి లచ్చయ్య పాల్గొన్నారు.

చిల్డ్రన్ యూత్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫెయిత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సేవ భారత్ వారి చిల్డ్రన్ యూత్ డవలప్మెంట్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ క్రిస్టియన్ కౌన్సిలర్ సభ్యులు వంటెపాక జానకియేసయ్య ప్రత్యేక ప్రార్థనలు చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరీ సేవ భారత్ సంస్థ ద్వారా అనేక సేవ కార్యాక్రమాలు చేపట్టి ఎంతో మంది పిల్లలను ఆధ్యాత్మిక కార్యాలలోనూ , యువకులకు ఉపాధి కల్పించడంలోనూ ఇంకా ఇతర కార్యక్రమాల ద్వారా పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతిరోజు 1నుండి10 వ తరగతి పిల్లలకు ప్రత్యేక ట్యూషన్ ఏర్పాటు చేసి చదువులో ఆసక్తి కల్పిస్తున్నట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో ట్యూటర్ ద్రాకపల్లి, లెన్సి, పద్మాచారి, స్వరూపసురేష్, శోభ, శైలజ, ప్రభుదాస్ పాల్గొన్నారు.

చల్లాఅప్పిరెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంగారెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చల్లా అప్పిరెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చల్లా అప్పిరెడ్డి మృతదేహాన్ని బుధవారం సందర్శించారు.పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు, మాట్లాడుతూ చల్లా అప్పిరెడ్డి తండ్రి చల్లా సీతారాంరెడ్డి వేములపల్లి మండలంలో పార్టీని నిర్మించారని తెలిపారు.నాడు జరిగిన వీరతెలంగాణ విప్లవ పోరాటంలో చల్ల సీతారాంరెడ్డి కీలకపాత్ర పోషించారన్నారు.ఆయన కుమారుడైన చల్లా అప్పిరెడ్డి సీపీఐ(ఎం) సభ్యునిగా కొనసాగుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని పేర్కొన్నారు.అనేక ఉద్యమాలు, పోరాటాలలో అప్పిరెడ్డి పాల్గొన్నారని గుర్తు చేశారు.యూటీఎఫ్ నాయకులుగా పనిచేసి ఆ సంఘం విస్తరణ కోసం కృషి చేశారన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ చల్ల సీతారాంరెడ్డి కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీకి అంకితమై పనిచేశారన్నారు.పార్టీ అభివృద్ధి కోసం వీరి కుటుంబం చేసిన త్యాగం మరువలేనిదన్నారు.అమరవీరులు చూపించిన బాటలో నేటి యువత నడుం బిగించాలని, అప్పుడే వారి ఆశయాలను సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు మల్లు వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హరితహారం, బీసీ రుణాలపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి జిల్లా పంచాయతీ అధికారి ఎన్.యాదయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహిస్తున్న హరితహారం ,రూ.లక్ష బీసీ రుణాలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీడీవో శాంతకుమారి, లావణ్య,ఏపీఓ శైలజ,మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలపరిధిలోని అదనపు ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో నిబంధనలకు విరుద్ధంగా మండల విద్యాధికారి పక్షపాత వ్యవహారంగా కొంతమంది ఉపాధ్యాయులను బదిలీచేయడం జరిగిందని వాటిని వెంటనే రద్దుచేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పి.వీరస్వామి డిమాండ్ చేశారు.బుధవారం ఎంఈఓకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.జూన్ 30 న ఉపాధ్యాయ సంఘాలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమన్వయ సమావేశం ఎంఈఓ సమక్షంలో జరిగిందన్నారు.ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా ఉత్తర్వులు ఇచ్చారన్నారు.వెంటనే సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం అమలు చేయాలన్నారు.ఈసమావేశంలో ప్రధానకార్యదర్శి కే.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అంకితభావం గల ఉపాధ్యాయుని కోల్పోవడం బాధాకరం

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఉద్యోగమే పరమావధిగా భావిస్తూ విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ మంచి అంకిత భావం గల ఉపాధ్యాయున్ని కోల్పోవడం బాధాకరమని మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ అన్నారు.పట్టణ కేంద్రంలో ఎస్‌కేఎస్ ఫంక్షన్‌హాల్ నందు బుధవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు బుడిగ వెంకటేశ్వర్లు సంస్కరణ సభ నిర్వహించారు.వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రేమతో ఆప్యాయతతో చక్కటి విద్యా బోధనతో ఆకట్టుకునే తమ తోటి ఉపాధ్యాయున్ని కోల్పోవడం బాధాకరమన్నారు.వెంకటేశ్వర్లు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెండెం శ్రీనివాస్‌గౌడ్,బొమ్మగాని ప్రభాకర్, కడియంవెంకట్‌రెడ్డి ,సీతారాంరెడ్డి, సిరికొండఅనిల్, కొనతం చిన్న వెంకటరెడ్డి, పారేపల్లి శేఖర్ రావు, ధూళిపాల ధనుంజయ నాయుడు అనంతు శ్రీనివాస్‌గౌడ్, బుడిగ వెంకటప్పయ్య, సువర్ణ, చిన్నప్ప బియ్యాల వెంకటనర్సయ్య, కృష్ణయ్య, అక్కయ్యబాబు, గోనె రామారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాలకు వేసిన ఓల్డ్‌లను ఓపెన్ చేయాలి

నవతెలంగాణ-మోతె

రైతుల ఖాతాలకు వేసిన ఓల్డ్‌లను ఓపెన్ చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు బుధవారం నడిగూడెం మండలకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ.లక్ష మాఫీ చేస్తామని ప్రకటించారన్నారు.వెంటనే లక్ష రూపాయలు మాఫీ చేయాలని, రైతు ఖాతాలకు వేసిన ఓల్డ్‌లను వెంటనే ఓపెన్‌చేయాలని కోరారు.



ధర్నాకు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు బూత్కూరు వెంకట్‌రెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య,మాజీవైస్‌ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, రైతులు పుట్ట చంద్రయ్య, దాసరి రవి, కాంపాటి శ్రీను, కాసాని గోపాలకృష్ణ,బొడ్డు నగేష్, పుల్లయ్య, గునుగుంట్ల భిక్షం, తిరపయ్య,రాంరెడ్డి,శ్రీనివాస్, భిక్షం, వెంకన్న పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రయివేట్,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి సాయికృష్ణ, సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈవిషయమై ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు.రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని కోరారు.డివిజన్ వ్యాప్తంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారని విమర్శించారు.యూనిఫాం, షూ ,టై,బుక్స్,స్పోర్ట్స్ డ్రస్ తదితర మెటీరియల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులను ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు. రూ.వేల ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమములో నక్కా నవీన్, సందీప్ కుమార్ ,సాయి, బడేటి కల్యాణ్, నిఖిల్, విజయ్ కుమార్, ఉపేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



జీవనశైలి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి కల్యాణ్‌చక్రవర్తి

నవతెలంగాణ-కోదాడరూరల్

జీవనశైర్యలు మార్పులు చేసుకోవడం వల్ల మనం ఎన్నో వ్యాధులనుంచి కాపాడుకోవచ్చని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి కల్యాణచక్రవర్తి అన్నారు.బుధవారం పట్టణ ప్రాథమికఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అసంక్రమిత వ్యాధుల ప్రత్యేక స్క్రీనింగ్ ఈ నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల మనం ఎన్నో వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు.బీపీని అదుపులో ఉంచుకోకపోతే శరీరంలోని అవయవాలపై తీవ్రమైన దుష్ఫలితాలు ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు.ఆ ప్రభావం మెదడు,కన్ను, కిడ్నీల పనితీరుపై ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఆహారంలో ఉప్పు తగ్గించుకోవడం అవసరమన్నారు.ప్రతి రోజు అరగంట పాటు కనీస వ్యాయామం చేయాలని సూచించారు.అనంతరం ఆరోగ్య కార్యకర్తలకు బీపీమిషన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమాంజలి, ఆరోగ్య విస్తరణ అధికారి సురేంద్ర, రూపవతి,కల్యాణి, కల్పన, మంగ, రజియా, జయకుమారి, నీరజ, రాధ, వీరలక్ష్మీ, జయకుమారి పాల్గొన్నారు.



పెన్షనర్ల సమస్యలపై ఎస్టీఓకు వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్‌పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటంలో భాగంగా బుధవారం ఎస్టీఓకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా పెన్షనర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ కొంతకాలంగా తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన స్పందన లేదన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా 11వ పీఆర్సీ కమిటీ వేయాలని, జిల్లాకు రెండు వెల్‌నెస్ సెంటర్లను, క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఈహెచ్‌ఎస్ కింద ఏర్పాటు చేయాలన్నారు.పెండింగ్ డీఏలు,పీఆర్సీ, ఏరియస్‌ను ఏకకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఎల్ఎన్.రెడ్డి, సీహెచ్.సైదులు, అంజయ్య, ఆంజనేయులు, ఎం.వెంకట్‌రెడ్డి, డి.పద్మావతి, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ రక్షణ కోసం అంగన్వాడీ ఉద్యోగులకు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కనీసవేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడిచినప్పటికీ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, జిల్లా సహాయకార్యదర్శి యల్క సోమయ్యగౌడ్, ఎస్.నాగార్జున, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



మండలకేంద్రంలో ఇంటర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

చిలుకూరు మండలకేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ కాలేజీని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి నాగాటి రాములు డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని కొండాపురం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.దాదాపుగా 10 గ్రామాల ప్రజలు మండలకేంద్రానికి పది నుంచి పదిహేను కిలోమీటర్ల మేర దూరం కావడంతో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు కోదాడకు వెళ్లాలంటే ప్రభుత్వ బస్సులు నడపడం లేనందున ఉదయం 10 గంటల దాకా ఆటోల కోసం వేచిచూడాల్సి వస్తుందని తెలిపారు.ఒక ఆటో కదలాలంటే మినిమం 5 నుండి 10 మంది ఉంటే తప్ప ఆటో కదిలే పొజిషన్‌లో లేదన్నారు. ఇలా ప్రతినిత్యం కోదాడకు వెళ్లి చదువుకోవాలంటే సగం క్లాసులు అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, రైతుసంఘం మండల అధ్యక్షులు ఎగడిలింగయ్య, బత్తినివెంకటయ్య,పిల్లి వీరమల్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజీవి మనుగడకు మొక్కలే ఆధారం

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రతి జీవి మనుగడకు మొక్కలే ఆధారమని,ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని సూర్యతండా గ్రామపంచాయతీలో కలెక్టర్ పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తన సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో పాటల ద్వారా హరితహారంపై అవగాహన కల్పించి మాట్లాడారు. మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు,పర్యావరణానికి ఏ విధమైన ఉపయోగాలు కలుగుతాయోనన్నది వివరించారు.గ్రామస్తులందరూ తమ ఇంటి పరిసరాల్లో,బడుల్లో, గుడుల్లో,ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ,పొలాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు గంట భిక్షపతి,మాగి శంకర్,వేముల శ్రవణ్,ఈర్ల సాయి,పల్స నిర్మల,నెమ్మాది స్రవంతి, సిర్పంగి రాధ,ఇందిర,ప్రియదర్శిని గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ తీరుతో చెరుకు రైతులకు తీరని నష్టం

నవతెలంగాణ-కోదాడరూరల్

చెరుకు పంట పండించిన రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు కత్రం నాగేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఏడాదిపాటు పండించిన చెరుకు పంటకు క్వింటాకు రూ.400 చెల్లిస్తేనే గిట్టుబాటవుతుందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.10 పెంచడంతో రైతులకు ఒరిగేదేమీ లేదన్నారు. పెరిగిన ఎరువులు, డీజిల్ ధరలతో చెరుకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.పెరిగిన ధరలకనుగుణంగా స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.



భూతగాదాలో వృద్ధురాలిపై హత్యాయత్నం

- కర్రలతో తీవ్రంగా దాడి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

భూతగాదాల నేపంతో వృద్ధురాలిపై కర్రలతో తీవ్రంగా దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన షేక్ యాకూబులి అనారోగ్యంతో ఉండగా భార్య అసేన్‌బి తన వ్యవసాయ భూమిని దున్నిస్తుండగా భూమి పక్కనే ఉన్న షేక్ మల్సూర్, షేక్ లతీఫ్ వారి కుటుంబ సభ్యులు మరో నలుగురు కలిసి గతంలో ఉన్న గెట్టు తగాదాల నెపంతో కర్రలతో తీవ్రంగా దాడి చేశారు.సుమారు అసేన్‌బీని ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించినట్టు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. భూమి దున్నుతున్న ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికి రావడంతో దాడి ప్రయత్నించిన లతీఫ్ మన్సూర్ అక్కడి నుంచి పరారయ్యారు.దాడిలో అసేన్‌బీ తలకు చేతికి కడుపుపై తీవ్ర గాయాలయ్యాయి. స్పృహ పడిపోయిన అసేన్‌బీని గ్రామస్తులు, కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు అందుబాటులో లేనందున పోలీసులకు 100కు ఫోన్ చేయగా పోలీసులు స్పందించలేదని సమాచారం.మంగళవారం సాయంత్రం దాడి జరిగి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చేరిన అసేన్ బీ గురించి పట్టించుకోకపోగా దాడి చేసిన వారు పోలీసులకు ఫిర్యాదు చేశారంటూ పోలీసులు కుటుంబసభ్యులకు ఫోన్ చేసి బెదిరించినట్టు తెలిసింది. పోలీసుల నిర్లక్ష్యంపై జిల్లా ఎస్పీని కలవున్నట్లు బాధితురాలి కుటుంబసభ్యులు తెలిపారు.ఈ విషయమై ఎస్సై యాదవేందర్‌రెడ్డిని నవతెలంగాణ వివరణ కోరగా తాను రెండ్రోజులుగా సెలవుల్లో ఉన్నానని, బుధవారం జిల్లా మీటింగ్‌లో ఉన్నట్టు తెలిపారు.స్టేషన్‌కు వెళ్లాక వివరాలు తెలుసుకుని విచారణ చేయిస్తామన్నారు.

ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-నాగారం

మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న హవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని హవర్లీ బేస్డ్ ఉపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిబోయిన నాగరాజు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.మోడల్‌స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బదిలీ చేస్తున్నట్లు విద్యాశాఖ జీవో జారీ చేసినందున ఆరేండ్లుగా హవర్ లీ బేస్డ్ కింద పని చేసే ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం మా సేవలను కూడా బదిలీ స్థానాల్లో అక్కడక్కడ ఉపయోగించుకోవాలని కోరారు.

హరితహారం లక్ష్యాన్ని సాధించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



హరితహారం లక్ష్యాన్ని సాధించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ బాబాల శ్రీనివాస్ అన్నారు.మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం హరితహారంపై సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శులకు, ఇతర అధికారులకు సూచనలు అందచేశారు.మండలానికి హరితహారం ద్వారా రెండు లక్షల మొక్కలు నాటాల్సి ఉందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాంపతినాయక్, ఎంపీఓ నరేష్,ఎంఈఓ రవి, కార్యదర్శులు, టీఏలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహలక్ష్మి పథకం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్న సందర్భంగా నూతన రేషన్‌కార్డులను, ఇండ్లను మంజూరు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి ధనంజయనాయుడు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సమితి అధ్యక్షుడు ఎల్లావులరమేశ్, చిలకరాజు శ్రీను, జక్కుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
గురువారం 06 జులై 2023

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం 330వ రోజు కొనసాగింది. ఈ దీక్షకి చల్లూరి చిన్న పోచయ్య , గంధమల్లవెంకటేశం, సిస్రాశ్రీపతి, వడ్లకొండనారాయణ, ఎలాగందుల శ్రీనివాస్ చెన్నపెద్దనర్సింగరావు, శ్యామలపరమేష్, గుర్రంఅంజనేయులు బందరిరాజు గోలుసులశ్రీనివాస్, కటకంనగేష్, కటకంశివ , కటకంప్రశాంత్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామింద్ల నరేందర్, గుర్రం సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

బీసీల రాజకీయ ప్లీనరీ ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే బీసీల రాజకీయ ప్లీనరి ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండలం అధ్యక్షులు గణం నరసింహ కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు అనుసరించవలసిన విధానంపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించేందుకు 10వేల మంది బీసీ ప్రతినిధులతో రాజకీయ ప్లీనరి ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్లీనరికి పార్టీలకు అతీతంగా బీసీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో దామాషా ప్రకారం ఆయా సామాజిక వర్గాల అభ్యర్థులకు టికెట్లు ఇవ్వాలన్నారు.రాయితీలు సంక్షేమ పథకాలు బీసీడిక్లరేషన్ అంటూ రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.

రైతును రాజు చేయాలన్నదే కేసీఆర్ సంకల్పం

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-గుండాల



రాష్ట్రంలో రైతును రాజు చేయాలనే సంకల్పంతో ఉచిత విద్యుత్,రైతుబంధు,మిషన్ కాకతీయ లాంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా వరి సాగును పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వంగాల గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం,అంబాల గ్రామంలో 9 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. బుర్జుబావి,పాచిల్ల గ్రామాల్లో రూ.20 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో తెలంగాణ రైతన్నలు గర్వంగా చెప్పుకునే విధంగా దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగారన్నారు .రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పం దాదాపు నెరవేరిందన్నారు. రైతుల కష్టంతో తెలంగాణ అన్నపూర్ణ రాష్ట్రంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కి మాత్రమే రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. 60 ఏండ్ల తెలంగాణ అభివృద్ధి పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రైతుల కష్టాలను దూరం చేస్తూ తీసుకొచ్చిన ధరణిని రద్దు చేస్తామని తిరిగి రైతులను కష్టాల పాలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనివాళ్లు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి తలమానికంగా ఉన్న సెక్రటేరియట్ భవనాన్ని కూల్చివేస్తామని, ఖబ్రస్తాన్ లలో తవ్వకాలు చేస్తామని అంటున్న బీజేపీ ఓటేయొద్దన్నారు. నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు విషయంలో దొరికిన బండి సంజయ్ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి తడి బట్టలతో అక్టోబర్ 22న అబద్ధపు ప్రమాణం చేయడంతో ఆ దేవుడి ఉగ్రరూపంతో ఇప్పుడు తగిన శాస్తి జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనకు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యకమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మివైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి,జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మూగల శ్రీనివాస్ ఆయా గ్రామాల సర్పంచులు పాల అబ్బులు,యాస భాషి రెడ్డి,తోటకూరి రాధిక,పందుల రేఖ ఎంపీటీసీలు బొంగు శ్రీశైలం,కొర్న నరేష్,కుంచాల సుశీల,పొన్నగాని మహేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు నాయకులు పాండరి గౌడ్, రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్, దశరథ గుప్తా,చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులు, అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణ పనులు, పీహెచ్సీ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేయాలని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ ,సర్పంచ్ పోగుల అంజనేయులు, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఈఈ వెంకటేశ్వర్లు, డి ఈ శివకుమార్, ఏఈ తులసి కృష్ణ, ఉపసర్పంచ్ పలుగుల మధు, వార్డు సభ్యులు బొల్లారం రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

మల్లేశంను పరామర్శించిన డీసీసీబీచైర్మెన్

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. బుధవారం డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పమర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పో రెడ్డి శ్రీనివాస్ ,మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ , పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుకొప్పుల కిష్టయ్య, పత్తి వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్ బీసు కృష్ణంరాజు, మార్ పల్లి బిక్షపతి ,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి ,కొల్లూరు పాల సెంటర్ చైర్మెన్ దార సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

నవతెలంగాణ -ఆలేరురూరల్

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నర్సయ్య అన్నారు. బుధవారం మండలంలోని శారాజీపేట గ్రామ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వేలాదిమంది మధ్య తరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతను ఇస్తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ను పార్టీలకతీతంగా అన్ని కుటుంబాలకు గ్రామంలో అందజేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని పనులను కేవలం స్థానిక ఎమ్మెల్యే చొరవతో గ్రామంలో అభివృద్ధి పనులు అత్యధికంగా చేయించామన్నారు. రైతుల గుండెల్లో సీఎం కేసీఆర్ ఉన్నాడని పేర్కొన్నారు చిన్న సన్న గారు రైతులు తేడా లేకుండా రైతుబంధు అందరికీ అందిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ చెప్పుడు మాటలు విని రైతులు మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంతి మహేందర్, పార్టీ జిల్లా నాయకులు మో రిగాడి అశోక్,వార్డు సభ్యులు పసుపుల సురేష్, దూడల ఎల్లయ్య,బాబు, పుట్టాల రమేష్ ,లక్ష్మణ్,రామనరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

బకెట్ బిర్యాని సెంటర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం బకెట్ బిర్యాని పాయింట్‌ను ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, జిల్లా గ్రంథాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మోటకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని కంచనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు డేగల పాండు యాదవ్, కాంగ్రెస్ నాయకులు డేగల అంజయ్య తల్లి లక్ష్మమ్మ మంగళవారం సాయంత్రం మృతిచెందారు. బుధవారం లక్ష్మమ్మ మృతదేహాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, ఎమ్మె లింగస్వామి తదితరులు ఉన్నారు.



డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, నాగేశ్వర్, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, బత్తిని సహదేవ్ ఉన్నారు.

కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా వనిత

నవతెలంగాణ - భువనగిరి



కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ధోనకొండ వనిత ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిస్కోంట్ల సత్య నారాయణ, డి. రాములు, సోమయ్య రఘు బాబు, అబిద్ అలీ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కడారి నరసింహ, ఉపాధ్యక్షులుగా మెలుగు బాబు, సెక్రెటరీగా చందర్, కోశాధికారిగా నంది శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా మోహన్ రావు, శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, నంది శ్రీనివాస్, కిరణ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -బొమ్మలరామరం

ప్రజలు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానికంగా ఏవైనా నేర ఘటనలు జరిగిన వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి తక్షణమే తెలపాలని శిక్షణ ఐపీఎస్ అధికారి శివం ఉపాధ్యాయ సూచించారు. మండలంలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.నేరాల నియంత్రణ కోసం ప్రాథమికంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు,స్థానిక యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అనవసర ఫోన్ కాల్స్ కు, మెసేజ్ లకు స్పందించకూడదని సూచించారు. ఎస్సై జి.శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నవ తెలంగాణ-మోత్కూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభజస్టిన్ అన్నారు. మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బుధవారం పాఠ్య పుస్తకాలను అందించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అనుభవం కలిగిన లెక్చరర్లతో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ కళాశాలల ప్రచారపు మాయలో పడవద్దని విద్యార్థులకు, తల్లిదండ్రులను కోరారు. గత విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన ఆరుగురు విద్యార్థులు కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో 5 సంవత్సరాల పాటుసుమారు రూ.2.50లక్షలు పొందే వీలుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్, అగ్రికల్చర్ కోర్సుల్లో ఫీజు రియంబర్స్ మెంట్ అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పరంగా అందే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులుపాల్గొన్నారు.

మండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మండలి మాజీ చైర్మెన్ కనకమామిడి స్వామి గౌడ్, జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంజల వెంకన్న , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్స్‌కు వేతానాలు పెంచాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ రూ. 1623 లతో నెల రోజులు కుటుంబం ఎలా గడుస్తుందని ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. జెడ్పీ కార్యాలయం ఎదుట చేపట్టిన స్వీపర్ల సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. 40ఏండ్లుగా ప్రభుత్వ మండల పరిషత్ ,జిల్లా పరిషత్ పాఠశాలల్లో స్వీపర్స్ గా పని చేస్తున్న వారికి కేవలం రూ. 1623 నుండి రూ.4వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. రోజుకు 50 రూపాయలలోపు వేతనంతో కుటుంబం ఏ విధంగా గడుస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని కనీస వేతనం రూ. 27వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,స్కూల్ స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ, ఉపాధ్యక్షులు బైరు జంగయ్య, సహాయకార్యదర్శి వెంకటేష్, కోశాధికారి తుమూకుంట రమేష్, కార్యవర్గ సభ్యులు బాలమని, తడక బిక్షపతి, మల్లెల స్వామి, బిక్షపతి పాల్గొన్నారు.

విద్యార్థులకు హాస్టళ్లలో వసతి కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్షేమ హాస్టల్లో వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ కోరారు. బుధవారం మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు సకాలంలో నడవకపోవడం, కొన్ని గ్రామాలకు బస్సులే వెళ్లకపోవడంతో విద్యార్థులు కాలేజీకి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టళ్లలో ఉండడానికి అవకాశం కల్పించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలను, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్, అఖిల్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



గొర్లకాపరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో బుధవారం రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ మల్లేశ్వరికి జిల్లా గొర్ల కాపరుల డైరెక్టర్ జల్లి నరసింహులు ఆధ్వర్యంలో గొర్ల కాపర్లు వినతిపత్రం అందజేశారు . 559,10 26 జీవో ప్రకారం గొర్లకు మేత సౌకర్యం, గొర్ల కాపరులకు జీవాల పంపిణీ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెటర్నరీ డాక్టర్ చైతన్య, గొర్ల కాపర్లు రామ్మూర్తి , సాయిలు ,ఐలయ్య, శరత్ బాబు , బీరప్ప , కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ భవనానికి స్థలం కేటాయిస్తాం

- తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్ కుమార్

నవతెలంగాణ-మోత్కూర్



సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనానికి మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో నాలుగు గుంటల స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ హామీ ఇచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండలశాఖ నూతన కార్యవర్గం బుధవారం ఎమ్మెల్యే కిశోర్ కుమార్ హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఈనెల 7న శంకుస్థాపన చేస్తానన్నారు. భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కు రెడ్ క్రాస్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ డా.జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎస్ఎన్. చారి, మోత్కూర్ మండల అధ్యక్షులు ఓ. సత్య నాథ్, కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్ రెడ్డి, కోశాధికారి బుస్స రవి , ప్రతినిధులు చేపూరి అనిల్, బాలెంల మధు, అశోక్ , చంద్రమౌళి, ఎస్.భాస్కరాచారి, టి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగ ,కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



నేటి నుండి నిర్వహించనున్న జీపీ కార్మికుల, ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి కోరారు.బుధవారం ఉద్యోగ కార్మికులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మూడేండ్లుగా అనేక విధాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినప్పుడల్లా హామీలు ఇస్తున్నదే తప్ప అమలు చేయడంలేదన్నారు. కనీస వేతనం నెలకు రూ.21వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల బాధ్యులు కొంగరి మారయ్య,జేఏసీ అధ్యక్షులు ముత్యాల చంద్రకాంత్, ఏర్పుల సైదులు,రేవనపల్లి వీరయ్య, రవి, చింతకింది మహేష్, బద్దు, చింతకింది సుశీల, లక్ష్మమ్మ, జనగాం మల్లమ్మ, పద్మ, సురివి మాధవి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేటి నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు కోరారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కనీస వేతనం 11వపీఆర్సీ నిర్ణయించిన రూ.19 వేలు వేతనంగా చెల్లించి, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలని కోరారు.

మోత్కూర్ : గ్రామపంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో వివిధ కేటగిరీల వారీగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్ లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు గా, వివిధ కేటగిరీల్లో పంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తునారని, జీఓ నెంబర్ 51 ద్వారా మల్టీ పర్పస్ విధానాన్ని తెచ్చి కేటగిరీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, సోమరాజు ఉన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలి

- .భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోరిగ సోములు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



భవన నిర్మాణ కార్మికులకు గృహ నిర్మాణం కోసం రూ.10లక్షల ఆర్థిక సాయం అందజేయాలని బిల్డింగ్ వర్కర్స్,అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గోరిగ సోములు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో కొంగరి మారయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతస్తులకొద్దీ అందమైన భవనాలు నిర్మించే నిర్మాణారంగ కార్మికులు విధులేని పరిస్థితుల్లో నిలువ నీడ కోసం అద్దె కొంపల్లో ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు దయనీయ స్థితిలో బతుకుల ఎల్ల తీస్తున్నారన్నారు.సొంత ఇల్లు లేక స్థలం ఉన్నా నిర్మించుకునే స్తోమత లేక అద్దే కొంపలోనే బతుకుతు న్నారన్నారు. సొంత ఇల్లు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య ఉద్యమాలతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి నెల్లికంటి జంగయ్య, నాయకులు కర్తల శంకరయ్య,దోసర్ల అంజనేయులు, కత్తుల గాలయ్య, వస్కుల దుర్గయ్య, పంది లింగయ్య, రాచకొండ నరసింహ, రొమ్ముల గాలయ్య, గోపరాజు మల్లేష్, మల్లయ్య, బంగారి కృష్ణసిరివంగి యాదయ్య, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

మండలంలోని అనంతారం గ్రామంలో అధికారిక తన సందర్భంగా దళిత బంధు ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిలదీసి ప్రశ్నించిన దళిత మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన బీఆర్ఎస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంఘటనపై ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు .కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రలోని అంబెద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను చేసిన వాగ్దానాలను అమలుపరచాలని ప్రశ్నించిన మహిళలపై దురుసుగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో ఇచ్చిన వేల ఎకరాల విలువైన భూములను దళితుల నుండి బలవంతంగా లాక్కొని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు నిర్మించుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణా రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పడిగెల ప్రదీప్, మండల అధ్యక్షులు కోట మహేందర్, ఓ బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నర్సింహ, డీసీసీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు మెడికల్ కిట్స్ ఇవ్వాలి

- పశుమిత్రల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



పసుమిత్రులకు యూనిఫామ్ ,మెడికల్ కిట్స్ ఇవ్వాలని పసుమిత్రలను కార్మికులుగా గుర్తించి వారికి కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ పశు మిత్రల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఒక్క రోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2700 మంది, జిల్లా వ్యాపితంగా 106 మంది సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇందులో మహిళలే ఉన్నారని వీరికి ఐకేపీ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా పశుమిత్రులుగా నియమించారని తెలిపారు. వారికి కనీస వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ,ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వరలక్ష్మి,బోడ భాగ్య ,జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీలత,జిల్లా సహయకార్యదర్శి శిరీష , నాయకురాల్లు మనీషా, వసుధ,కవిత, అనిత,శ్రీదేవి,కావ్య,రామనుజమ్మ,నిర్మల, రమాదేవి, భవిత పాల్గొన్నారు.



జ్యోతి ప్రవీణ్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ - రాజాపేట

ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎన్నికైన మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ దంపతులను ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బుధవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవినీ ఎస్సీ వర్గానికి కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లోజాతీయ నాయకులు మంద శంకర్ , సీనియర్ నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ , తాటికాయల నరేందర్ , బూడిద జానీ రాంగోళ్ళ శ్రీను,యాదగిరి గుట్ట మండల కన్వీనర్ సుంచు ఆలేరు మండల కన్వీనర్ గుండెపు మధు , పెద్దోళ్ల ప్రభాకర్, బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.



ఈ పాస్ ద్వారానే ఎరువులను, విత్తనాలను అమ్మాలి

నవతెలంగాణ- భువనగిరి

ఈపాస్ ద్వారానే ఎరువులను, విత్తనాలను అమ్మాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, భువనగిరి ఏడిఏ దేవ్ సింగ్ ,యాదగిరిగుట్ట ఏడిఏ పద్మావతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా విత్తన తనిఖీ బృందంచే ఎరువులు, విత్తన దుకాణాలు ,శ్రీ శ్రీనివాస ఫర్టిలైజర్ షాప్, మాదాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్స్ ,బిల్ బుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈపాస్ మెషిన్‌లో తేడాలను గుర్తించి, ఎరువులు ఈపాస్ ద్వారానే అమ్మాలని డీలర్లు బాలరాజు, సతీష్ లను ఆదేశించారు. ప్రతిరోజు సీడ్స్ స్టాక్ బోర్డును అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దుర్గేశ్వరి పాల్గొన్నారు.



పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

చంద్రహాస్ యోజన సంఘం సభ్యులు కందాల సంపత్‌రెడ్డి మాతృమూర్తి కందాల యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.7వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన పవర్ లూమ్ సంఘం గౌరవ అధ్యక్షుడు దేవులపల్లి రాములు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంటపార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, దేవులపల్లి వెంకన్న, ఎండీ.యూసఫ్, వంటేపాక సతీష్, వంటేపాక నక్షత్, పందిరి సతీష్ పాల్గొన్నారు.



జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆయా జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్‌నాయక్, యాదవ సంఘం మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీయాదవ్, దాసరాజు జయరాజు కోరారు. బుధవారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభలో అత్యధికంగా అణగారిన వర్గాల జనాభా వున్నప్పటికీ అదే స్థాయిలో సీట్లు కేటాయించకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రధాన రాజకీయ పక్షాలు 80శాతం జనాభా వున్న వర్గాలకు అత్యధిక సీట్లు ఇచ్చి కేటాయింపులో ప్రాదాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు మాన్య నాయక్, సురేష్ యాదవ్, శివ యాదవ్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలకి పర్సు, ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-చండూర్

మున్సిపల్ పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన గండు రమాదేవి అనే మహిళ చండూరులోని బ్యాంక్‌కు వెళ్ళే క్రమంలో తన మొబైల్ ఫోన్ పర్స్‌ని పోగొట్టుకుంది. చండూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగా చండూరు ఎస్సై సురేష్ స్పందించి వెతకగా ఫోన్‌ను, పర్స్‌ని పిర్యాదిరాలికి అందజేశారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, కానిస్టేబుల్ అనంతరెడ్డి, సురేష్ ఉన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేట పట్టణంలోని శివజ్యోతి ఆస్పత్రిలో తొంటి నరానికి శస్త్ర చికిత్స నిర్వహించుకుని చికిత్స పొందుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షంను ఆర్డీవో రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొండ జానకిరాములు, వెటర్నరీ డాక్టర్ వెంకన్న, రాయి రమేష్, సోషల్ మీడియా నిమ్మల ప్రవీణ్ బుధవారం పరామర్శించారు.ఎంపీపీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లింగాల సర్పంచ్ మామిడి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు నల్లపు శ్రీనివాస్, దాచేపల్లి సుధాకర్, రణపంగ దుర్గయ్య, రణపంగబద్రి, సోషల్ మీడియా వారియర్స్ గుండు మనిదీప్, మామిడి నవీన్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ఎదుట బుధవారం పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం నల్లగొండ డివిజన్ కమిటీ అధ్యక్షులు చిలుక సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన పెన్షనర్లకు పెన్షన్ చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్లో ఉన్న రెండు డిఏలను వెంటనే విడుదల చేయాలని, తదితర సమస్యల పరిష్కారించాలని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ పెన్షనర్లు పొందే జీవన భృతిపై ఆదాయపన్నును రద్దు చేయాలని, కోల్ మైన్స్ పెన్షనర్ల కనీస పెన్షన్‌ను రూ.15000గా నిర్ణయించి డి.ఆర్ లు అమలు వర్తింపచేయాలని, కేంద్ర ప్రభుత్వం పెన్షన్ ధరలకు 70 సంవత్సరాల నుండి అదనపు పెన్షన్ (అడిషనల్ క్వాంటం) చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ కమిటీ అధ్యక్షులు చిలుక సోమయ్య, ప్రధాన కార్యదర్శి చేపూరి పరుశరాములు, టాప్రా జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పాదూరి విద్యాసాగర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్,నల్గొండ డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండాల బిక్షమయ్య, కోశాధికారి రాపోలు వెంకటేశం, టాప్రా నాయకులు కౌసల్య, చంద్రమౌళి, ప్రసాద్, సత్తయ్య, కుందూరు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ వెంకటేశ్వర' డిగ్రీ కళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ ఎయిడెడ్ ప్రభుత్వ కళాశాలగా మార్చాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలెబోయినకిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈవిషయమై బుధవారం ఆ సంఘం నాయకులు కళాశాల ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి వెంకటనర్సయ్య 82 ఎకరాల స్థలాన్ని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు ఇచ్చారన్నారు. ఈ కళాశాల 1971 లో ప్రారంభమై 52 ఏండ్లుగా నేటికీ నడుస్తున్న కళాశాల స్థలాన్ని ఇతర విద్యాసంస్థలకు వాడడంతో భవిష్యత్‌లో డిగ్రీ చదువుతున్నే విద్యార్థులకు నష్టం వాటిల్లే ప్రమాదముందన్నారు. కళాశాలలో ఏడాదికి దాదాపుగా 1600 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. డిగ్రీ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని పెట్టడం మూలంగా పేద బడుగు బలహీన విద్యార్థులు ఫీజులు కట్టలేనటువంటి పరిస్థితిలో చదువుకు దూరం అవుతున్నారు. సూర్యాపేటకు చుట్టుముట్టు 40 నుండి 50 కిలోమీటర్ల దూరం నుంచి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ కళాశాలలో చదువు కోసం వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ సహాయకార్యదర్శి బట్టిపల్లి పరమేష్, వేణు, ప్రశాంత్, సిద్దు, మహేష్, వీరు,రంజిత్, బాలు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌ను సన్మానించిన నారాయణరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను బీజేపీ అధిష్టానం ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మెన్‌గా బాధ్యతలను అప్పగించిన నేపథ్యంలో బుధవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రాజేందర్ తో గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బీజేపీ బలమైన శక్తిగా ఎదిగేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

ప్రకృతి విపత్తులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండెంట్ జాహేద్‌ఖాన్

నవతెలంగాణ-భువనగిరి



వాతావరణ మార్పుల కారణంగా అకస్మాత్తుగా సంభవించే ప్రకృతి విపత్తులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండెంట్ జాహేద్ ఖాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రకృతిలో అకస్మాత్తుగా సంభవించే విపత్తులపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో జరిగే మార్పుల కారణంగా వర దలు,అగ్నిప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు,గుండె పోటులాంటివి మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా ఇలాంటి ప్రమాదాలు రావ చ్చన్నారు.ఇలాంటి విపత్తులపై విద్యార్థులకు సరైన అవగాహన ఉన్నట్లయితే సకాలంలో బాధితులను రక్షించవచ్చున్నారు. విజయవాడకు చెందిన ఎన్ డిఆర్‌ఎఫ్ సభ్యులు 'ఫెమెక్స్'అవేర్నెస్ ప్రోగ్రామ్ ను జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థ ల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐఎన్ఎస్ పి ముఖేష్ కుమార్,ఎస్ఎల్ ఎన్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఎన్డీఆర్‌ఎఫ్ జవాన్ లు జగదీష్, సందీ ప్,పాష, ఆనంద్, కళాశాల అధ్యాపకులు బాల్ రెడ్డి, కిష్టయ్య, సుధా, శివప్రసాద్, సిద్ధిరాములు, భాస్కర్, రామకృష్ణ, స్నేహలతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



నిరుపేద వైద్యానికి రూ.2.50లక్షల ఎల్‌ఓసీ ఇప్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ నిరుపేదకు మెరుగైన వైద్యం కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ స్పందించి చేయూతనిచ్చారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డ్ ఇందిరానగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కందుకూరి యాకయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. అతనికి మెరుగైన చికిత్స చేయాల్సి రావడంతో యాకయ్య పరిస్థితిని 6వ వార్డ్ కౌన్సిలర్ వనం స్వామి, యాదాద్రి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కిశోర్ కుమార్ అతనికి మెరుగైన వైద్యం కోసం రూ.2.50 లక్షల ఎల్ వోసీ ఇవ్వగా బుధవారం వారు నిమ్స్ ఆస్పత్రిలో యాకయ్యకు అందజేశారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కు యాకయ్య తో పాటు కుటుంబ సభ్యులు రుణపడి ఉంటామన్నారు. యాకయ్య ఆరోగ్య పరిస్థితి పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కు కౌన్సిలర్ స్వామి, ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తిరుమలేష్ కృతజ్ఞతలు తెలిపారు.



మల్లేశంను పరామర్శించిన కుంభం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామ సర్పంచ్ (సిపిఎం నాయకురాలు) ఎదునూరి ప్రేమలత భర్త మల్లేశం ఇటీవల కింద పడి ఫ్రాక్చర్ కాగా బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏల్లంల జంగయ్య యాదవ్, ఎంపీపీ నూతి రమేష్ రాజు, ఎంపిటిసి పాశం శివానంద్, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, బొల్లెపల్లి అశోక్, ఓరుగంటి నాగయ్య గౌడ్, కొండల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సిరి సంపదతో శ్రీనివాసపురం

- 4 కోట్లతో గ్రామ అభివృద్ధి
- పల్లె ప్రగతితో మారిన గ్రామ రూపు రేఖలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- కొత్త గ్రామపంచాయతీతో కొత్త కళ

నవతెలంగాణ -ఆలేరురూరల్

రాష్ట్ర సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి మౌలిక వసతుల కల్పన కోసం గ్రామపంచాయతీ పాలకవర్గాలు పోటీపడి అభివృద్ధి చేస్తున్నాయి .అందులో భాగంగా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులతో గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మండలానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీనివాసపురం గ్రామపంచాయతీ నూతనంగా ఏర్పడ్డది 2019 గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఈ గ్రామం గ్రామపంచాయతీగా ముస్తాబైంది .గ్రామంలో 1246 మంది జనాభా అందులో పురుషులు 620, స్త్రీలు 626 మంది ఉండగా 750 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు.ఈ గ్రామానికి 14,15,వ ఆర్థిక సంఘాల ద్వారా ప్రతి నెల రూ.69000 వేలు కేటాయిస్తున్నారు. ఆ నిధులతో గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెలా జీతాలు ఇస్తూ పారిశుద్ధ పనులను పక్కాగా నిర్వహిస్తున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు దోమల మందు, బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నారు.గ్రామంలో ఇప్పటికే పల్లె ప్రగతి పనులు పూర్తయ్యాయి. 12,50,000తో వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ 2 లక్షలా 50 వేలు గ్రామంలో వీధి వీధిన సిసి రోడ్లు మొత్తం నిర్మాణం చేపట్టారు .45 లక్షలతో గ్రామంలో మట్టి రోడ్డు లేకుండా సిసి రోడ్డు వేశారు .జనగాం పాత హైవే రోడ్డు ఆనుకొని శ్రీనివాసపురం గ్రామానికి 2 కోట్ల 64 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు.







గ్రామపంచాయతీ ట్రాక్టర్ 9 లక్షలతో కొనుగోలు చేశారు. విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం ఒక లక్ష రూపాయలతో ఏర్పాటు చేశారు. గ్రామానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ 15 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

పూర్తి కావాల్సిన భవనాలు

గ్రామానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 13 లక్షలు మంజూరు కావడంతో ఆ కేంద్రం నిర్మాణ దశలో ఉంది. అదేవిధంగా 8 లక్షలు అంగన్ వాడి మంజూరు కావడంతో వాటి నిర్మాణం తొందరలోనే పూర్తి కానుంది. మినీ ఫంక్షన్ హాల్ 13 లక్షలు ,గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు మంజూరై పనులు జరుగుతున్నాయి.

ప్రల్లె ప్రకృతి వనంతో గ్రామ రూపురేఖలు మారిపోయాయి..

గ్రామంలోని ప్రతివీధిలోనూ రోడ్డుకు చుట్టుపక్కల నర్సరీ మొక్కలు పెంచుతూ గ్రామంలో ఆక్సిజన్ శాతం పెంచే విధంగా చేస్తున్నారు. పల్లె ప్రకృతి వనంతో మొక్కలు ఏపుగా పెరిగాయి. కాంపోస్టు షెడ్యూల్లో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వేస్తున్నారు. గ్రామంలో నీటి సమస్య గతంలో ఉండే ఇప్పుడు ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా పదివేలకు పైగా మొక్కలు నాటి వాటిని గ్రామపంచాయతీ సిబ్బంది సంరక్షిస్తున్నారు అవి ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. గ్రామంలో నర్సరీ మొక్కల న వనసేవకురాలు కాపాడుతుంది పండ్ల మొక్కలు, పూల మొక్కలు అత్యధికంగా పెంచుతున్నారు.

గామంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

పార్టీలకు అతీతంగా గ్రామంలో ఎవరు చనిపోయిన గ్రామ సర్పంచి వడ్ల నవ్య శోభన్ బాబు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. అదేవిధంగా అప్పుడప్పుడు 50 కిలోల బియ్యం కూడా అందిస్తున్నారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చి ఆదుకునే గుణం గ్రామ సర్పంచ్కి ఉందని పలువురు

పల్లె ప్రగతితో అభివృద్ధి
- సర్పంచ్ వడ్ల నవ్య



పల్లె ప్రగతిలో భాగంగా గ్రామం అభివృద్ధి పనులు పూర్తి చేసాం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తున్నాం. గ్రామంలో డంపింగ్ యార్డ్ వైకుంఠధామం పల్లె ప్రకృతి వనం నర్సరీ మొక్కల పెంపకం. గ్రామంలో గల్లి గల్లిన రోడ్డుకు ఇరువైపులా సిసి రోడ్డు వెంబడి రహదారి వెంబడి మొక్కలు విచ్చలవిడిగా పెంచడంతో అవి ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. రాష్ట్రానికి గ్రామాలు పట్టు కొమ్మ లాగా అన్న విధంగా అభివృద్ధి చేస్తున్నాం గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడుతున్నారు.

పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు
- ఉడుగు శ్రీనివాస్ గ్రామస్తుడు



పల్లె ప్రగతిలో పల్లె రూపురేఖలు మారాయి గ్రామస్తులమంతా గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నాం గ్రామంలో పల్లె ప్రగతి పనులు పూర్తయ్యాయి. గ్రామంలో విద్యార్థులు ఆటలలో రాణించాలని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో నిత్యం విద్యార్థులు ఆడుకుంటున్నారు గ్రామంలో ఏ సమస్యా ఉన్న వెంటనే పరిష్కారం చేస్తున్నారు.

సమస్యలు లేకుండా చేస్తున్నారు
-చారి గ్రామస్తుడు



గ్రామంలో వీధిలైట్ల సమస్య లేదు పారిశుధ్య సమస్య లేదు నీటి సమస్య లేదు ఎప్పుడో ఒకసారి ఉంటే రోజుకు ఒక వార్డు శుభ్రం చేయాలని పాలకవర్గం సిబ్బందికి చెప్పడంతో గ్రామంలో సమస్య లేకుండా చేస్తున్నారు ముందు ముందు ఇలాగానే గ్రామం ఉండాలి.



సురేష్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మెన్‌గా దారా సురేష్ ఎన్నిక కావడంతో బుధవారం పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి జయమ్మ ,వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోర్ కొప్పుల కిష్టయ్య, మందనపల్లి సర్పంచ్ పండరి ,శర్బనాపురం ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్ , మహేందర్ ,నూతన డైరెక్టర్లు అచ్చిని బిక్షపతి ,సాంబులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఇక్కుర్తి మాజీ సర్పంచ్ మహ్మద్ ఖాదర్, ఇటీవల మృతిచెందాడు. కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, ఖాదర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూమిని పేదలకు కేటాయించాలి

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని పాషాహి అషురానా పీర్ల కొట్టానికి చెందిన 963 సర్వే నెంబర్ లోని ఎకరం 18 గుంటల భూమిని బేషరుతుగా పేదలకు కేటాయించాలని 28వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ కైరం కొండా వెంకటేష్ ప్రభుత్వాన్ని వక్ఫ్ బోర్డును డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని భారత్ టాకీస్ ఎదురుగా వర్ఫ్బ భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. వక్ఫ్ బోర్డు కు చెందిన భూమిని ఇప్పిస్తామనిపేద ప్రజలనుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిసిందన్నారు. రెవెన్యూ మున్సిపల్ అధికారులు స్పందించి అమ్మకాలను అడ్డుకోవాలని కోరారు. ఈ విషయంపై మంత్రి కేటీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ, చైర్మెన్ ,కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు పాల్గొన్నారు.



రాముకు నివాళులర్పించిన డీసీసీబీ చైర్మెన్

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలోయాకరీ అంజయ్య కుమారుడు యాకరి రాము ఇటీవల మృతిచెందాడు. బుధవారం కుటుంబాన్ని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శించి రాము చిత్రపటానికి నివాళులర్పించారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ఇటీవల 12 వ వార్డులో మరణించిన కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు బుధవారం బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య సహకారంతో బియ్యం పంపిణీ చేశారు. మృతుల కుటుంబాలు లక్కకుల లక్ష్మీ నారాయణ, బోడ మల్లయ్యలకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజాస్ ,మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.